**ఫిబ్రవరి 27, 2018**

**దీ రామకృష్ణ మ్యూచువలీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, నిడదవోలు, ఆంధ్ర ప్రదేశ్ పై భారతీయ రిజర్వు బ్యాంకు జరిమానా విధించింది**

భారతీయ రిజర్వు బ్యాంకు ఆదేశాలు మరియు డైరెక్టర్లు/వారి బంధువులకు రుణాలు ఇవ్వడంలో మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించే విధానంగా) లోని సెక్షన్ 46(4) తో కలిపి, సెక్షన్ 47A(1)(b) లోని అధికారాలను వినియోగించుకొని, భారతీయ రిజర్వు బ్యాంకు, ది రామకృష్ణ మ్యూచువలీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, నిడదవోలు, ఆంధ్ర ప్రదేశ్ పై రూ.1.00 లక్షల (లక్ష రూపాయలు) జరిమానా విధించింది.

భారతీయ రిజర్వు బ్యాంకు, బ్యాంకుకు జారీచేసిన షో-కాజ్ నోటీసుకు ప్రతిస్పందనగా బ్యాంక్ ఒక లిఖితపూర్వక సమాధానాన్ని సమర్పించింది. ఈ కేసులోని వాస్తవాలను, బ్యాంక్ ప్రత్యుత్తరం మరియు వ్యక్తిగత విచారణ లోని అంశాలను పరిశీలించిన తరువాత, ఈ విషయంపై, భారతీయ రిజర్వు బ్యాంకు మార్గదర్శకాలను పాటించడంలో బ్యాంకు ఉల్లంఘనలకు పాల్పడినట్లు నిర్ధారణకు వచ్చి జరిమానా విధించాలని నిర్ణయించడం జరిగింది.

అనిరుద్ధ డి. జాధవ్

అసిస్టెంట్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2017-2018/2302**